




ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్, టీచర్ల ఎన్నికలకు ఓట్లు నమోదుకు మరో రెండు రోజులు మాత్రం అవకాశం ఉంది. ఓట్లు చేర్పునకు పెద్దఎత్తున ధరఖాస్తులు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వస్తున్నాయి. తూర్పు రాయలసీమ పరిధిలో బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలు వస్తున్నాయి. 2017 నాటికి ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లు 2,18,357 మంది, టీచర్లు 20,257 మంది ఓట్లు నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం 4వ తేదీ వరకు నియోజకవర్గ పరిధిలో 2,45,821 మంది గ్రాడ్యుయేట్లు, 11,060 మంది టీచర్లు ఓట్లు నమోదు చేసుకున్నారు. నెల్లూరు జిల్లాలో ఇప్పటి వరకు 66,010 మంది గ్రాడ్యుయేట్లు, 3,784 మంది టీచర్లు ఓట్లు నమోదు చేసుకున్నారు. ఈనెల 7వ తేదీ చివరి రోజు కావడంతో అందరు పెద్ద ఎత్తున నమోదు చేసుకుంటున్నారు.

రెండ్రోజులు అవకాశం..!

- గ్రాడ్యుయేట్, టీచర్లు ఓట్లు వేగవంతం
- 2017లో గ్రాడ్యుయేట్ 2,18,357, టీచర్లు 20,257
- గ్రాడ్యుయేట్‌లు ప్రస్తుతం 2,45,821, టీచర్లు 11,060

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్, టీచర్ల నియోజకవర్గం ఎంఎల్‌సి ఎన్నికలు వాడి వేడిగా సాగుతున్నాయి. ఈ నియోజకవర్గాల్లో పీడీఎఫ్ అభ్యర్థులతో గతంలో విజయం. అధికార వైసిపి ఈ ధపా ఎన్నికలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 2014లో జరిగే సాధారణ ఎన్నికలకు వీటిని సెమీ ఫైనల్‌గా భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది. ప్రభుత్వ ఉద్యోగులను ఇందు కోసం ఉపయోగించుకుంటున్నారు. ఓట్లు నమోదు చేసుకుంటేనే భారీగా అధికారపార్టీనేతలు తాయిలాలు అందజేస్తున్నారనే విమర్శలున్నాయి. టీచర్లు, గ్రాడ్యుయేట్‌లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనిపిస్తుంది. గతంలో ప్రభుత్వం అవలంభించిన ఉద్యోగ వ్యతిరేక విధానాలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఎలాగైనా అధికారపార్టీ అభ్యర్థులను ఓడించాలని కసితో పనిచేస్తున్నారు. మరో వైపు అధికారపార్టీ అభ్యర్థులు, ఎంపి, ఎంఎల్‌ఎలు, నేతలు ఈ ఎన్నికల్లో గెలవడం వల్ల ఉద్యోగులు, యువత తమ ప్రభుత్వం వైపుఉన్నారని చెప్పుకోడానికి ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటి వరకు భారీగానే ఓటర్లు చేరారు. 5వతేది ఓట్లు వివరాలు రావాల్సి ఉంది.6, 7 వ తేదీలతో కలిసి గ్రాడ్యుయేట్ మూడు లక్షలు, టీచర్లు 15 వేల మంది వరకు నమోదయ్యే అవకాశాలు కనిపిపస్తున్నాయి. ఆన్‌లైన్ , ఆఫ్ లైన్ ఓటర్లు నమోదు వేగవంతంగా సాగుతోంది. డిఇఒ బదిలీ అంశం చర్చనీయాంశమైంది. ఎన్నికలు జరుగుతోన్న వేళ విద్యాశాఖ అధికారులు బదిలీలను ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

రెండు రోజులు అవకాశం..!

తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓట్లు నమోదు వేగవంతంగా సాగుతోంది. 4 వతేదీ నాటికి నియోజకవర్గ పరిధిలోని ఆరు జిల్లాల్లో భారీగా నమోదు చేసుకున్నారు. 2017 నాటికి 2,18,357 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు చేరారు. ప్రస్తుతం 2,45,821 వరకు గ్రాడ్యుయేట్ ఓట్లు చేరారు. 2017 నాటికి టీచర్లు 20,257 మంది , ప్రస్తుతం 11,060మంది టీచర్లు ఓట్లు నమోదుచేసుకున్నారు. గతం కంటే మెరుగుదల కనిపిస్తోంది. నెల్లూరు జిల్లా పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లు 2017లో 55,438 మంది ఉండగా, ప్రస్తుతం 66,010 వరకు చేరారు. టీచర్లకు సంబందించి 2017లో 4,630 మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం ఇప్పటి వరకు 3,784 మంది చేరారు. మరో రెండు రోజులు అవకాశం ఉండడంతో మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. 7వ తేదీ చివరి రోజు కావడంతో నమోదు ఊపందుకుంది.

4-11-22వతేది వరకు ఓట్లు వివరాలు

జిల్లా	2017 (గ్రా)	2017 (టీ)	2022 (గ్రా)	2022 (టీ)
బాపట్ల	19,557	1283	15304	515
ప్రకాశం	51217	3853	61376	2165
నెల్లూరు	55438	4630	66010	3784
చిత్తూరు	29079	3720	32871	1290
తిరుపతి	49509	4889	54728	2824
అన్నమయ్య	13557	1882	15532	482
మొత్తం	2,18,357	20,257	2,45,821	11060

గమనిక : ప్రస్తుతం 4 వతేది వరకు ఉన్న ఓట్లు వివరాలు



మున్సిపల్ కార్మికులకు
హెల్త్ అలవెన్స్ కొనసాగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

మున్సిపల్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ యథావిధిగా కొనసాగించాలంటూ కార్పోరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. శనివారం కార్పోరేషన్ కార్యలయం ఎదుట మున్సిపల్ కార్మికులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పోరాడి సాధించుకున్న ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ జనవరి నుండి నేటి వరకు కార్మికులకు చెల్లించిన వాటిని తిరిగి రికవరీ చేయాలని ట్రెజరీ అధికారులు మున్సిపల్ కమిషనర్లకు నోటీసులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఈ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ వద్ద ధర్నా చేపట్టామన్నారు. ధర్నా కార్యక్రమం అనంతరం కమిషనర్ హరితకు యూనియన్ నాయకులు, కార్మికులు కలిసి వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, రూరల్ గౌరవాధ్యక్షులు కిన్నెర కుమార్ మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ అనే పేరుతో రూ.6 వేలు అందజేశారన్నారు. ఈ అలవెన్స్‌ను జనవరి నెల కార్మికులకు ప్రభుత్వం అందజే యకపోవడంతో మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేసి తిరిగి సాధించుకున్నారన్నారు. ఈనెలలో విజయవాడ సి ఎఫ్ ఎం ఎస్ అధికారులు ట్రెజరీ అధికారులకు మున్సిపల్ కార్మికులకు జనవరి నుంచి అందజేసిన హెల్త్ అలవెన్స్ ను వారి జీతాల నుండి రికవరీ చేయాలని నోటీసులు పంపించడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల హెల్త్ అలవెన్స్ ను వెంటనే తిరిగి జమ చేయాలని చెబుతున్నారు. అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. ఏ ఒక్క సమస్య పరిష్కరించకుండా, ఈ రాష్ట్ర ప్రభుత్వమే సమస్యలను సష్టించి తిరిగి మరల వాటిని పరిష్కారం చేస్తున్నట్లు నటిస్తున్న దన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల జీతాల నుండి ఆరు నెలల హెల్త్ అలవెన్స్ రికవరీ చేయాలంటూ విడుదల చేసిన జివొను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు బత్తల కిష్టయ్య, కొండా ప్రసాద్, సంపత్, రంగయ్య మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దేశ మూర్తి, సుజాతమ్మ, అశోక్, లోకేష్, వజ్రమ్మ పాల్గొన్నారు.

బస్ పాస్‌లు పంపిణీ

గుడ్లూరు :మండలంలోని మొగుల్లూరు దగ్గర ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులకు దాత మొగుడు గ్రామానికి చెందిన సతీష్ వర్మ ఆయన నాయనమ్మ జ్ఞాపకార్థం200 మంది విద్యార్థినులకు ఆర్టీసీ బస్సులను ఉచితంగా చెడువారు అందజేశారు. బస్సు పాసులు అందజేసిన దాత సతీష్ వర్మకి పాఠశాల ప్రత్యేక అధికారిని సింధు పాఠశాల సిబ్బంది అభినందించారు.

హరిత నగరంగా తీర్చిదిద్దుతాం..!

నెల్లూరు :"జగనన్న హరిత నగరాలు" కార్యక్రమం అమలులో భాగంగా నగర వ్యాప్తంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణతో ఆదర్శ నెల్లూరు హరిత నగరాన్ని తీర్చిదిద్దుదామని నగర పాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి ఆకాంక్షించారు. హరిత నగరాలు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక రూరల్ నియోజకవర్గం బుజ బుజ నెల్లూరు వల్లూరమ్మ కాలనీ ప్రాంతంలో మొక్కలను నాటి సంరక్షణా బాధ్యతలను స్థానికులకు అప్పగించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడారు.నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత, వైఎస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కార్పొరేటర్ కూకటి ప్రసాద్, ఎ. ఎమ్.సి చైర్మన్ కూకటి హరిబాబు, కో ఆప్షన్ సభ్యులు మొబీనా, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఎస్.ఈ సంపత్ కుమార్, ఉద్యాన శాఖ ఈ.డి ప్రదీప్, డి.ఈ లు శేషగిరిరావు, సురేష్ పాల్గొన్నారు.

పేదలకు అత్యాధునిక వైద్యసేవలు

నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని పేద ప్రజలందరికీ అత్యాధునిక వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా "పట్టణ ఆరోగ్య కేంద్రాల" నిర్మాణం జరుగుతోందని నగర శాసన సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ వెల్లడించారు. స్థానిక మూలాపేట, ఈ.ఎస్.ఆర్.ఎమ్ పాఠశాల, కొండ దిబ్బ సమీపంలో నూతనంగా 1.45 కోట్ల రూపాయలతో నగర పాలక సంస్థ నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. కమిషనర్ శ్రీమతి హరిత, జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు రామకష్ణ, వేలూరు మహేష్, గుంజి లక్ష్మి, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, ఊటుకూరు నాగార్జున, నాయకులు నూనె మల్లికార్జున, చాట్ల నరసింహ రావు, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయంలో కమిషనర్ తనిఖీ

నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు స్థానిక ప్రజలకు అనుదినం అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్రస్థాయి వరకు ప్రజలకు సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కమిషనర్ శ్రీమతి హరిత సూచించారు. స్థానిక 39/2 మూలాపేట, ఈ.ఎస్.ఆర్.ఎమ్ పాఠశాల, కొండ దిబ్బ సమీపంలోని సచివాలయాన్ని కమిషనర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి, సచివాలయం పరిధిలోని గహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేసారా అని విచారించారు.

21న జాతీయ లోక్ అదాలత్

నెల్లూరు :జిల్లాలో ఈనెల 12వ తేదీన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎం .శ్రీనివాసులు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లాలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. యామిని అధ్యక్షతన ఈనెల 12వ తేదీన నెల్లూరు నగరంలోని న్యాయస్థానాల సముదాయం లో గల న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వివరించారు.

పేదలకు వైద్యసేవలందించాలి

నెల్లూరు :బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని డాక్టర్ పి.చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరు, వెంకటేశ్వరపురంలోని శ్రీసాయి యోగ ధ్యాన మందిరంలో పీఎంపీ అసోసియేషన్, బ్లాక్ బోర్డు మిత్రమండలి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పభుత్వం బాధితులకు అన్నివిధాలా సహకరించలేదని, ప్రజలు కూడా వారికి సహాయపడాలని ఆయన అన్నారు. అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, బిబిఎంఎం చైర్మన్ నరసాపురం ప్రసాద్, పీఎంపీ నాయకులు దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, హెల్పింగ్ హాండ్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సనావుల్లా, రవి, శ్రీనయ్య పాల్గొన్నారు.

7న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

నెల్లూరు :బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ నవంబర్ 7 వ తేదీన కలెక్టరేట్ ఎదుట జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం వెన్నెలకంటి రాఘవయ్య భవన్ లో గిరిజన ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు మహా ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించి విలేకర్ల సమావేశం నిర్వహించారు.గిరిజన సంఘంనాయకులు మాట్లాడారు. భోయలను ఎస్‌టి జాబితాలో చేర్చే విషయమై ఏర్పాటు చేసిన శ్యామల ఆనందకుమార్ ఏక సభ్య కమిషన్ ను, దీనిపై విడుదల చేసిన జివొ నంబర్ 52 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కన్వీనర్ కెసి పెంచలయ్య, జిల్లా నాయకులు %దీూ% శేఖర్, రాపూరు కష్ణయ్య, దాసరి పోలయ్య, చౌటూరు శీనయ్య, ఇండ్ల రవి, కొమరగిరి దయాకర్, కత్తి రామచంద్రయ్య, మహిళా కమిటీ సభ్యులు చెంబేటి ఉష, బాపట్ల సత్యవతి, చెంబేటి సుమతి, ఏకోల్లు లక్ష్మి పాల్గొన్నారు.

'పిఎం కిసాన్'కు మరో అవకాశం

వలేటివారిపాలెం :పిఎం కిసాన్ పథకం కింద వివిధ కారణాలతో లబ్ధి పొందకుండా ఆగి పోయిన రైతులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు మండల వ్యవసాయాధికారి ఎం హేమంత్‌భరత్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. పిఎం కిసాన్‌కు ఈకెవైసి చేయించుకుని, వారందరూ ఈ నెల 20వ తేదీలోపు సదరు గ్రామాల్లో ఉన్న రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి చేయించుకోవాలన్నారు. మండలంలో ఇంకా 1834 మంది రైతులు తమ ఈకేవైసి చేయించుకోవాల్సి ఉన్నట్లు గుర్తించామన్నారు. పూర్తి వివరాలకు మండల వ్యవసాయాధికారి 8331057163 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

ఎంఎల్‌సి ఓట్ల నమోదులో అక్రమాలను అరికట్టండి..!



వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

నెల్లూరు : త్వరలోనే జరిగే ఎంఎల్‌సి ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకొనేందుకు అక్రమ పద్ధతిలో అనర్హులను ఓటర్లుగా నమోదు చేస్తున్నారని, ఈఅక్రమాలకు అడ్డుగా నిలుస్తున్నారన్న కారణంతో జిల్లా విద్యాశాఖాధికారిని ప్రభుత్వం బదిలీ చేసిందని ఉపాధ్యాయ సంఘం యూటిఎఫ్ జిల్లా కమిటీ పేర్కొంది. శనివారం ఓటరు నమోదులో జరుగు తున్న అక్రమాలను నిలువరించాలని కోరుతూ యూటిఎఫ్‌జిల్లా కమిటీ ఇన్‌ఛార్జి డిఈఓను కలిసి వినతిపత్రం అందజేసింది. ఎన్నికల సంఘం విడుదల చేసిన నియమ నిబంధనలను అనుసరించి ఓటర్లను చేర్పించాలని, అందుకు విరుద్ధంగా ఓటరుగా నమోదు చేసేందుకు అనుమతి ఇస్తున్న ప్రయివేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిడిఎఫ్ ఉపాధ్యాయ అభ్యర్థిపి. బాబురెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు, యుటిఎఫ్ అధ్యక్ష, కార్య దర్శులు జి.వి.చలపతిశర్మ, వి.వి.శేషులు, సహాధ్యక్షులు ఎంసి అచ్చయ్య, జిల్లా కార్యదర్శి ఎన్.మధుసూదనరావు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా కమిటీ ధ్వర్యంలో వినతి

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలను పురస్కరించుకొని ఓట్ల నమోదులో అక్రమాలను అరికట్టాలని కోరుతూ రీజనల్ జాయింట్ డైరెక్టర్ , ఇంచార్జ్ డీఈఓ సుబ్బారావును సిపిఎం జిల్లా కమిటీ కలిసి వినతి పత్రం అందజేశారు. శనివారం సిపిఎం జిల్లా కమిటీ నాయకులు ఇన్‌చార్జి డిఈఒను కలిసి కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అధికార పార్టీ అండతో నిబంధనలు తుంగలో తొక్కి ఓట్ల నమోదులో అక్రమాలకు పాల్పడుతున్నాయని పేర్కొన్నారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి కౌంటర్ సైన్ చేయవద్దని ,మూడు సంవత్సరాల సర్వీసు, ఆరు సంవత్సరాల పిఎఫ్ చెల్లించి ఉండాలన్న నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఓట్ల నమోదులో అక్రమాలకు పాల్పడితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ అక్రమాలపై ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేస్తామని ,జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అక్రమాలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు, ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎం .మోహన్ రావు , సిపిఎం రూరల్ డివిజన్ కార్యదర్శి బతలకిష్టయ్య, సిఐటియు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, డి సంపత్ ,చాంద్ బాషా, కష్ణ తదితరులున్నారు.



డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

'నారాయణ'లో అలర్జీ క్లినిక్ ఏర్పాటు



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - నెల్లూరు

చింతారెడ్డిపాలెంలోని నారాయణ హాస్పిటల్‌లో ఈ.ఎన్.టి విభాగానికి సంబంధించి ప్రతి మంగళవారం ప్రత్యేక అలర్జీ క్లినిక్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం నారాయణ హాస్పిటల్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ ఈ క్లినిక్ ద్వారా ప్రతిరోజూ ఇఎన్‌టికి సంబంధించి ఉచిత కన్సల్టేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. రూ. 2 వేల ఖరీదైన స్కిన్ ప్రిక్ పరీక్షను కేవలం రూ. 900 రూపాయకు అందిస్తున్నట్లు తెలిపారు. అలర్జీ నిర్ధారణ అయినవారికి, వైద్యులు సూచించిన వారికి 1,500 ఖరీదైన అలర్జీ పరీక్షలను కేవలం రూ. 750 చేయనున్నట్లు తెలిపారు.ముక్కు ద్వారా చేసే ఇంజక్షన్, ఒక్కరోజు హాస్పిటల్ ఛార్జీలతో కలిపి కేవలం రూ. 600కు చేయనున్నట్లు తెలిపారు. నారాయణ హాస్పిటల్ ఇ.ఎన్.టి విభాగాధిపతి డాక్టర్ ఎన్ జనార్ధన్, ప్రొఫెసర్ డాక్టర్ వి కష్ణచైతన్య మాట్లాడుతూ గత కొద్ది కాలంగా వివిధ రకాల అలర్జీపై ఎక్కువ శాతం రోగులు ఆస్పత్రికి వస్తున్నారన్నారు. అలర్జీలను ప్రత్యేక స్కిన్ ప్రిక్ టెస్ట్ (60 రకాల పరీక్షలు) ద్వారా గుర్తించి చికిత్సనందించేందుకు నారాయణ హాస్పిటల్ ఈ.ఎన్.టి విభాగంలో ఈ ప్రత్యేక అలర్జీ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హాస్పిటల్ ఎజిఎం సి హెచ్ భాస్కర్రెడ్డి మాట్లాడుతూ ఈ అలర్జీ క్లినిక్ ప్రతి మంగళవారం నారాయణ హాస్పిటల్ ఓపీ విభాగంలోని నాలుగో అంతస్తులోని ఇఎన్.టి విభాగంలో ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ముందస్తుగా పేరు నమోదు చేసుకునేందుకు, ఇతర వివరాల కోసం 7331170063 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.



మాట్లాడుతున్న డాక్టర్

అక్రమ నిర్మాణాలపై 'ఇంటూరి' ఫిర్యాదు

కందుకూరు :పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ పక్కన కేంద్ర ప్రభుత్వానికి చెందిన స్థలంలో, ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలను కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి నేతలతో కలిసి శనివారం పరిశీలించారు. నిబంధనలకు వ్యతిరేకంగా సెట్ బ్యాక్ ఏరియాలో శాశ్వతంగా ఉండేలా నిర్మాణం జరుగుతున్నట్లు గుర్తించారు. నాగేశ్వరరావు అక్కడి నుంచే టెలికం శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. నిర్మాణాలు జరుగుతున్న విషయం తమకు తెలియదని బదులిచ్చారు. అనంతరం అక్రమ నిర్మాణాల వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ మనోహర్ కు నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్యాలయానికి దగ్గరలోనే అక్రమ నిర్మాణం జరుగుతున్నా ఎందుకు పట్టించుకోలేదని కమిషనర్ ను నిలదీశారు. సదరు స్థలానికి సంబంధించిన ప్లాన్ తమ దగ్గర లేదని, ప్లాన్ పంపించాలంటూ బిఎస్ఎన్ఎల్ అధికారులకు గతంలోనే లెటర్ రాసినా వారు పంపలేదని కమిషనర్ సమాధానమిచ్చారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ, బిఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో గతంలో నిర్మించిన రెండంతస్తుల భవనాన్ని, మాచవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సూరం వేణుగోపాల్ రెడ్డి కి చెందిన స్వాతి నిర్మాణ సంస్థ ఇటీవల లీజుకు తీసుకుందన్నారు. భవనానికి, మెయిన్ రోడ్డుకు మధ్యలో ఉన్న స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని అగ్రిమెంట్‌లో ఉందని తెలిపారు. అయినా నిబంధనలను అతిక్రమించి ప్రహరీ గోడను కూల్చి వేయడంతో పాటు, శాశ్వతంగా ఉండేలా సెట్ బ్యాక్ ఏరియాలో పిల్లర్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. దీనిపై సబ్ కలెక్టర్, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల సుబ్బారావు, నియోజవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, ఐటిడిపి కోఆర్డినేటర్ షేక్ మున్నా, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిపోయిన వెంకటకష్ణ, బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పాల్గొన్నారు.



కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావు

రాష్ట్ర స్థాయికి ఎంపికైన ప్రాజెక్టు

వలేటివారిపాలెం : మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ పి శ్రీవెంకటేశ్వర్ శనివారం తెలిపారు. 'సమతుల్య ఆహారము' వివిధ కమ్యూనిటీలలో ఎలా ఉందనే విషయమై విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టును నెల్లూరులో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన సైన్సు పోటీల్లో ప్రదర్శించినట్లు ఆయన చెప్పారు. ఆ సందర్భంలో అధికారులు ఈ ప్రాజెక్టును రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారన్నారు. విద్యార్థిని అభినందిస్తూ జ్ఞాపికను అందజేశారు. ప్రాజెక్టు తయారీకి సహకరించిన ఉపాధ్యాయులు కె మరియాబాబు, విద్యార్థి మనోజ్‌ను అభినందించారు.



కిట్లు పంపిణీ

కందుకూరు :కందుకూరు కోటారెడ్డి నగర్‌లోని శ్రీ చైతన్య హైస్కూలులో శనివారం నాసా విద్యార్థులకు ప్రాజెక్ట్‌కు శ్రీ చైతన్య హైస్కూలు ప్రిన్సిపల్ బి.సురేష్ ,డీన్ జి.బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ సిఎస్‌సి డిపార్టుమెంట్ హెడ్ పివి.రాజులు చేతుల మీదుగా శ్రీ చైతన్య హైస్కూలు విద్యార్థులకు నాసా కిట్స్ పంపిణీ చేశారు. పాఠశాల నాసా ఇన్‌ఛార్జి ఎన్.రవి తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

మాలకొండ ఆదాయం రూ. 9 లక్షలు

వలేటివారిపాలెం : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ శనివారం సాధారణంగా కనిపించింది. ఆలయంలో ప్రత్యేకపూజలు జరిగాయి. పూజలు, వివాహాలు, తలనీలాలు, అద్దెలు, లడ్డూ ప్రసాదం అమ్మకం ద్వారా రూ. 9,21,919 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలిపారు. వలేటివారిపాలెం గ్రామానికి చెందిన వలేటి నాగేశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతులు అన్నదానంకు విరాళంగా రూ. 1,35,000 ఆలయ అధికారికి అందజేశారు. భక్తులకు అవసరమైన వసతులు కల్పించినట్లు వివరించారు.

వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్


పొందలకూరు : మండలంలోని మహమ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కనుపర్తి గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ లో భాగముగా వైద్యాధికారి డాక్టర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో శనివారం వైస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్వహించారు. జరిగింది. ఇంటింటా వైద్యం ఫ్యామిలీ డాక్టర్ విధానం లో భాగంగా మంచానపడ్డ పేషంట్ అనుకు నాగయ్యను పరీక్షించి సలహాలిచారు. పాఠశాలలో పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 104 డాక్టర్ ఆథిక్ రవికుమార్ , పర్యవేక్షకులు అనురాధ, ఆరోగ్య కార్యకర్తలు సుం దరయ్య, పెంచల లక్ష్మి,కమ్యూనిటీ హెల్త్ అడ్వైజర్ గోపికష్ణ, 104 సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి హేయం :సోమిరెడ్డి

నెల్లూరు : మాజీ సిఎం, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పర్యటనలో ఆయన కాన్వాయ్ పై దాడి చేయడం జగన్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గాలకు పరాకాష్ట అని, ఈ చర్యలన్నీ ఆయన ప్రోత్సహంతోనే చోటు చేసుకుంటున్నాయని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఈ మేరకు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో చంద్రబాబు నాయుడి నివాసంపై జోగి రమేష్ దాడికి వస్తే చర్యలు తీసుకోకపోగా ఆయన మంత్రి పదవితో ప్రమోషన్ ఇచ్చారన్నారు. టిడిపి జాతీయ కార్యాలయంపై దాడి చేసిన వారిపై ఈ రోజుకీ చర్యలు లేవన్నారు. ప్రతిపక్ష పార్టీని బూతులు తిడితే మంత్రివర్గం చోటు ఉంటుందని ప్రకటించడం దారుణమన్నారు.ఎపిలో జరుగుతున్న అరాచకాలు, కొందరు పోలీసుల దుర్మార్గాలపై నివేదిక తెప్పించుకుని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలు సొమ్మును దుర్వినియోగం చేయొద్దు

కందుకూరు :పేదలకు మెరుగైన వైద్యసేవలందించాలనే లక్ష్యంతో కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు అత్యవసరమైన మందులు కొనుగోలు చేస్తున్న ప్రయివేటు ఏజెన్సీల బిల్లు రేట్లు బయట మందుల షాపుల్లో అమ్ముతున్న రేట్లకంటే 30నుండి 40 శాతం అధికంగా ఉన్నాయని, ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయకుండా తేడాలను ఒక్కసారి చెక్ చేసుకోవాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి కోరారు. శనివారం కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివద్ధి కమిటీ సమావేశం వైద్యశాల సూప రింటెండెంట్ డాక్టరు శకుంతల అధ్యక్షతన జరిగింది. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక హాజర య్యారు. వైదశాల అభివద్ధి కమిటీ అజెండాలో ని పలు అంశాలను కమిటీ సభ్యులకు చదివి వినిపించారు. మహీధర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యశాలలకు మందులు సప్లైయి చేసే ప్రైవేటు ఏజెన్సీల వారు కమ్మక్తై సిండికేట్గా మారి వైద్యశాలలను పంచుకుని ఇంకోకరు టెండర్లు వేయకుండా అడ్డుపడుతున్నారని, దీనిపై సభ్యులు ఆమోదం తెలిపితే ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీకి పంపుదామని తెలిపారు. ప్రైవేటు ఏజెన్సీలు పరఫరా చేస్తున్న మందులు ఎక్స్పైర్ తేదీలను పరిశీలించాలని, కనీసం ఒకటిన్నర సంవత్సరం వ్యాలిడిటీ ఉండేటట్లు చూడాలన్నారు. కావలి వైద్యశాలలో మత్తు డాక్టరుకు ఒక ఆర్థోకేసుకు 3వేలు ఇస్తుంటే కందుకూరులో రూ.4500 ఇవ్వడం సరికాదన్నారు. ఇలా 'మీ ఇష్టం వచ్చినట్లు బిల్లులు చెల్లిస్తే నేను సంతకం పట్టేదేలేదని తెగేసి చెప్పారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ

విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ

ప్రజాశక్తి-సీతారామపురం : మహనీయులైన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్, మదర్ థెరిస్సా, కాన్షీరాం, అబ్దుల్ కలాం విగ్రహాల సముదాయానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమీపాన నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం భూమిపూజ నిర్వహించారు. భూమిపూజకు ముందు దళిత బహుజనులందరూ స్థానిక బస్టాండ్ నుండి ఊరేగింపుగా భూమిపూజ ప్రదేశానికి వచ్చారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం బౌద్ధమాంక్ కంతేజీ, ఫాదర్ జోష్ బాబు, సునీల్ కుమార్ ముస్లిం మౌజ్ మౌలాలి హిందూ పూజారి ఉమామహేశ్వరశర్మలతో పాటు ఉద్యమకారులు కృష్ణప్రసాద్ తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ డాక్టర్ కవితా ఎలిషామ్‌కుమార్, అధ్యక్షుడు నేలటూరి జాషువా, ప్రధాన కార్యదర్శి పిడతల ప్రభాకర్, నేలటూరి అబ్రహం, సర్పంచ్ కొడవలూరి భాగ్య కుమారి, ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపి జనిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రామిరెడ్డి తిరుపతయ్య, కవిటి బాలస్వామి, ఎల్ రమణయ్య, పిడతల సుధాకర్, గుండ్లపల్లి తిరుపాలు, కె.ఎల్. రాజు, బొగ్గవరపు రత్నం, భాస్కర్, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-వింజమూరు : పట్టణంలోని పౌర దుకాణాలలో శనివారం తూనికల అధికారి కమిలల్లా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు రాబడిన సమాచారం మేరకు పట్టణంలో బియ్యం 25 కిలోల బదులుగా 23 కిలోల బస్తా ప్రజలు దోచుకుని తిరువస్తారని పత్రికలో వచ్చిన కథనాల మేరకు.. తనిఖీలు నిర్వహించామన్నారు. కానీ వాస్తవ పరిస్థితుల్లో పట్టణంలో ప్రతి ఒక్క షాపు యజమాని 25 కిలోల బియ్యం గోతాల్లోనే ప్రజలకు సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఎటువంటి అవకతవకలు పాల్పడలేదు ఎక్కడైనా వినియోగదారులను మోసం చేస్తున్నట్లు కచ్చితమైన సమాచారం ఉన్నట్లయితే తమకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

సంపద తయారీ కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని బాలయపల్లి పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని శనివారం ఇఒపిఆర్‌డి ఎన్.భార్గవి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఎస్‌డబ్ల్యూపిసి కేంద్రాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని ఎరువులుతయారీ ద్వారా పంచాయతీ ఆదాయం పెంపొందించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్స్ పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలి

ప్రజాశక్తి-సీతారామపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు సేవలను ప్రజలకు తప్పనిసరిగా వెంటనే అందిస్తూ అవగాహన కల్పించాలని ఇఒపిఆర్‌డి ఎన్.భార్గవి సూచించారు. శనివారం మండలంలోని అయ్యవారిపల్లి సచివాలయాన్ని నోడల్ అధికారి, హౌసింగ్ ఎఇ పి.రామకృష్ణారావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపి సర్వేలు, ఆధార్ సర్వేలు, జెఎస్ఎస్, ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపి సచివాలయ ఉద్యోగుల రికార్డులు పరిశీలించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా మూడుసార్లు వేయాలన్నారు.

గౌసియాబేగంకు సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : వైఎస్ఆర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీత షేక్ గౌసియా బేగంను జమాతే ఇస్లామీహింద్ ఉదయగిరి మహిళా శాఖ సత్కరించి అభినందనలు తెలిపారు. శనివారం స్థానిక దిలావర్ భాయి వీధిలోని మదరసాలో చెక్క నగిషీ నిర్వాహకురాలు గౌసియా బేగంను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దిలావర్ భాయి వీధి మహిళలు పాల్గొన్నారు.

విజయ్‌కుమార్‌కు బీద పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్రగుంటకు చెందిన తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల పనిచేస్తున్న రావి విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులను, అతని అనుచరులను టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.



నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అజీజ్, కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, స్థానిక నేతలు మాలేపాటి నాగేశ్వరరావు, ఎన్నా బత్తిన వెంకటేశ్వర్లు, అన్నం ఆది శేషయ్య, మాధవరావు, ఎల్ సుధీర్, తిరుపతి రెడ్డి, సుబ్బారెడ్డి, జయరాజు, తదితరులున్నారు.

ఎంఎల్ఎపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి-కలిగిరి : ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిపై కొన్ని పత్రికలు, ఛానల్, సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని మండల వైసిపి కన్వీనర్ కాటు రవీంద్రారెడ్డి తెలిపారు. యలవల తిరుపాలు మాట్లాడుతూ కాలనీవాసులు ఎంఎల్ఎతో మాట్లాడిన మాటలను ఛానల్‌లో వక్రీకరించి చూపడం సిగ్గు చేటన్నారు. వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి బొల్లినేని వెంకట సత్యనారాయణ, రాధాకృష్ణారెడ్డి, శ్రీను, నాగేంద్ర, విన్నయ్య, తదితరులున్నారు.

ఎంఎల్ఎను కలిసిన డిడిఒ మునికృష్ణ

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక వైసిపి క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర ఇన్‌ఛార్జ్ డిడిఒ ఆర్.మునికృష్ణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిడిఒ మునికృష్ణ మాట్లాడుతూ ఆత్మకూరులో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ నుండి పదోన్నతిపై ఉదయగిరి ఎంఎస్ ప్రభుత్వ వైద్యశాలకు ఇన్‌ఛార్జి డిడిఒగా బాధ్యతలు చేపట్టడంతో ఎంఎల్ఎను కలిశానన్నారు. డెంటల్ వైద్యాధికారిని డాక్టర్ అనిస్ సల్మా, ల్యాబ్ టెక్నీషియన్ ఖాదర్ నవాజ్, ఉప సర్పంచ్ ముర్షదా హుస్సేన్, నాయకులు శ్రీను పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు పంచాయతీ పరిధిలో దోమల నియంత్రణకు శనివారం పారిశుధ్య పంచాయతీ కార్యాలయంలో చర్యలు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు అధికంగా వృద్ధి చెందడంతో ప్రజలు రోగాల బారిన పడకూడదని ఉద్దేశంతో సర్పంచ్ నల్లగొండ సుజాత ఆధ్వర్యంలో ఫాగింగ్ చేపట్టారు. పంచాయతీ ఇఓ సీనయ్య, ఉపసర్పంచ్ ప్రసాద్ రాజారావు, మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసరెడ్డి, నీలం సంజీవరెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, వివడల రాజారెడ్డి, సిబ్బంది, తదితరులున్నారు.

ప్రత్యేక కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : బుచ్చిరెడ్డి పాలెం నగర పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు పాలక వర్గం ఆమోదం తెలిపింది.శనివారం నగర పంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సమావేశంలో 70 తీర్మానాలు ప్రవేశపెట్టగా జరిగిన చర్చ లో 69 తీర్మానాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

8న అక్షర శిక్షణ తగతులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరలో ప్రారంభం కానున్న అక్షర కేంద్రాలపై 8వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2.30 నిమిషాల నుండి 5 గంటల వరకు ఎంపిడిఒ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు జరుగుతాయని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. వెల్ఫేర్ సహాయకులు, మహిళా పోలీసులు, విద్యా సహాయకులు అందరూ శిక్షణ తరగతులకు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర సిఐటియు పిలుపుమేరకు హెల్త్ అలవెన్సుల రికవరీ ఆపాలని పారిశుధ్య కార్మికులు శనివారం కావలి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిఇ శ్రీనివాసులుకు అర్జీని అందజేశారు. ఈ ధర్నాలో యూనియన్ గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్మికులను రకరకాల ఇబ్బందు లకు గురిచేస్తుందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి అధికారంలో లేనప్పుడు తాను అధికారంలోకి వస్తే కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, ఆనాడు హామీఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని అమలు చేయకుండా పారిశుధ్య కార్మికులకు 6000 హెల్త్ అలవెన్స్‌గా



ఇవ్వమని చెప్పారన్నారు. కార్మికులకు ఇచ్చే హెల్త్ అలవెన్సులను కూడా ఇప్పుడు 2022 జనవరి నుండి కార్మికుల దగ్గర నుండి రికవరీ చేయాలని అధికారులకు చెప్పడం చాలా అన్యాయమన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న హెల్త్ అలవెన్సును ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు దానికి తూట్లు పొడవడం చాలా విచారకరమైన విషయమన్నారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా పొగడ్తలతో కార్మికులను మభ్యపెడుతూ, ఇలాంటి ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ అలవెన్సుల రికవరీ ఆలోచనను విరమించుకొని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో పెద్దఎత్తున కార్మికులు పోరాటాలు కొనసాగిస్తారని పోరాటాల ద్వారానే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని, పోరాడి సాధించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.మధుసూదన్ రావు, వై.రవి, యూనియన్ నాయకులు ఎస్.ఆనందరావు, టి.మాల కొండయ్య, ఎం.చిన్న పాలయ్య, కావలి ఏసు, పి.జేమ్స్, ఒంగోలు రమేష్, తురక సీనయ్య, రోడ్ల వెంకటేశ్వర్లు, మహిళా నాయకులు చిన్నమ్మ, నారాయణమ్మ, రాజ్యలక్ష్మి, అనిత, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఓటునమోదు చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

- వ్య.కా.సం. ఖండన

ప్రజాశక్తి-కావలి

గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదు ప్రక్రియలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన కూడదని ఎన్నికల కమిషన్ ఒక వైపు చెబుతున్నా.. కావలి, కావలి రూరల్, జలదంకి మండలాల్లోని సచివాలయ ఉద్యోగులు నిర్భయంగా ఓట్లు చేర్పిస్తున్నారని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరు మాల్యాద్రి ఆరోపించారు. శనివారం కావలి సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పాల్గొంటున్న సచివాలయ సిబ్బందిపై ఎన్నికల సంఘం విచారణ జరిపి, తగు చర్యలు చేపట్టాలని అయన డిమాండ్ చేశారు. గ్రాడ్యుయేట్ ఓట్ల నమోదు కోసం అందజేస్తున్న అప్లికేషన్లను జలదంకి మండల రెవెన్యూ కార్యాలయంలో స్వీకరించకుండా, ఆన్‌లైన్‌లో



మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

ఓట్లకోసం నమోదు చేసుకొమ్మని తిప్పి పంపుతున్నారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఓట్ల నమోదులో పలు కార్పొరేట్ పాఠశాలల్లో 6 సంవత్సరాలపాటు పి.ఎఫ్. చెల్లించని వాళ్లను ఓటర్లుగా నమోదు చేస్తున్నా రని, ఇది నిబంధనలకు విరుద్ధమ న్నారు. ఎన్నికల అధికారులు తగు విచారణ జరిపి, చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్య.కా.సం. నాయకులు సీతారామయ్య, రాకేష్ పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలతో మాటామంతి

ప్రజాశక్తి-కావలి



స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో ఉన్న మానస క్యాంటీన్లో శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బనాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కాసేపు టీ తాగి సేదతీరారు. కావలి నియోజకవర్గంలో టిడిపి పుంజుకున్న వైనాన్ని చర్చించుకుంటూ ఆనందించారు. పార్టీ బలోపేతానికి మాలేపాటి చేస్తున్న కృషిని అభినందించారు. తదుపరి అక్కడి వారితో కాసేపు సరదాగా మాట్లాడి బయల్దేరారు. ఈ సందర్భంగా వీరితోపాటు రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ అలేఖ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగురి చంద్రశేఖర్, పార్లమెంటు యువత కార్యదర్శి పెనుబాపల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు పఠాన్ హనీఫ్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రహీం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, ముఖ్య నాయకులు పోతుగంటి శ్రీకాంత్, ఉప్పాల మాలకొండయ్య, దామా సుబ్బారావు, రమణ, శ్రీహరి తదితరులున్నారు.

ఓట్ల నమోదుకు తుది ప్రయత్నం

ప్రజాశక్తి-సీతారామపురం



తూర్పు రాయలసీమ పరిధిలోని జిల్లాలోని సీతారామపురం మండలంలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేషన్ ఎంఎల్‌సి ఎన్నికల దరఖాస్తు చేయడానికి స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్, ఎస్‌టియు ఆధ్వర్యంలో తుది కసరత్తు చేశారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రతాప్, ఎ.ఏడుకొండలు ఆధ్వర్యంలో గత 25 రోజులుగా మండలంలో వివిధ ప్రాంతాలలో గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సేకరించిన ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ అప్లికేషన్లు తుది జాబితా తయారు చేశారు. ఇప్పటివరకు మండలంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో దాదాపు 35 ఉపాధ్యాయ దరఖాస్తులు, 250 గ్రాడ్యుయేషన్ దరఖాస్తులను తహశీల్దారు కార్యాలయంలో ఇచ్చినట్లు ప్రస్తుత దాదాపు 75 గ్రాడ్యుయేషన్ దరఖాస్తులు, 5 ఉపాధ్యాయ దరఖాస్తులు సోమవారం తహశీల్దారు కార్యాలయంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఎంఎల్‌సి ఎన్నికల దరఖాస్తు చేయడంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడమ తిరుపతయ్య, మండల గౌరవ అధ్యక్షులు ఎస్.కె.రంతుజానే, యుటిఎఫ్ ముఖ్య నాయకులు బి.శ్రీనివాసులు, ఏ.ప్రసాద్, డి.వెంకటేశ్వర్లు, కొండయ్య, తదితరులున్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

నియోజకవర్గంలో నిరుద్యోగ యువత కోసం పలు ప్రయివేట్ కంపెనీల్లో వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పాటు చేసుకునేందుకు మెగాజాబ్‌మేళా నిర్వహించినట్లు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెగా జాబ్‌మేళాను మేకపాటి గౌతమ్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సీడ్స్ సంస్థ ఫౌండర్, మాజీ ఐఎఎస్ అధికారి ఆర్.చంద్రమహేశ్వరరెడ్డితో కలసి మెగా జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. తొలుత మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ వ్యవసాయంపై ప్రజలకు ఆసక్తి తగ్గుతుండడం, యువత సైతం ఉద్యోగాలు చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్న క్రమంలో ఉద్యోగాలకు డిమాండ్ పెరిగిందన్నారు. భవిష్యత్తులో ఆత్మకూరు నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు మెండుగా చేసి నిరుద్యోగ సమస్యను నిర్మూలించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆత్మకూరుకు గుర్తింపు వచ్చేలా ఉద్యోగాలకు ఎంపికయ్యే వారు ఈ ప్రాంతం నుంచి ఎక్కువ ఉండేలా చేస్తామన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 2800 మందికి



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఉద్యోగాల కోసం అర్జీలు దాఖలు చేసుకున్నారని, వారి కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఐఎఎస్ అధికారి, సీడ్స్ సంస్థ ఫౌండర్ ఆర్ చంద్రమౌళేశ్వరరెడ్డి మాట్లాడుతూ మేకపాటి కుటుంబం తొలి నుండి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, నాలుగు దశాబ్దాలు క్రితం మేకపాటి రాజమోహన్ రెడ్డి ఎంఎల్‌ఎగా, అనంతరం ఎంపిగా మెట్ట ప్రాంతమైన ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతాల్లో పాఠశాలల ఏర్పాటుకు, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ సర్దార్, కమిషనర్ రమేష్‌బాబు ఎంపిపిలు కేతా వేణుగోపాల్ రెడ్డి, బోయల పద్మజా రెడ్డి, మండల కన్వీనర్లు జితేంద్ర నాగ్‌రెడ్డి, పందెలపల్లి సుబ్బారెడ్డి, పట్టణ కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, జెడ్‌పి కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ కౌన్సిలర్లు మహబూబ్‌బాషా, తదితరులున్నారు.

జె.బి. యాజమాన్యానికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి



సిఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ద్వారా వై.ఎస్. ఆర్. లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు కావలి విశ్వోదయ, విద్యాసంస్థల, రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి అందుకున్న శుభ సందర్భంగా శనివారం పట్టణంలోని పలు స్వచ్ఛంద సంస్థలు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, జవహర్ భారతి కరెస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ సెల్ఫ్ ఫైనాన్స్ ఆర్.మాల్యాద్రిలను, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు మొఘల్ సలీంబేగ్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్ ఖాదర్‌బాషా, విశ్రాంత ఉప తహశీల్దార్, శిరాజ్ మొఘల్, షేక్ కరీముల్లా, ముస్లిం మైనారిటీ నాయకులు, సయ్యద్.ఘని బాషా, హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు షేక్ రియాజ్, జామియా మజీద్, అధ్యక్షులు కలుసుకొని శు భాకాంక్షలు, శుభాభినందనలు, తెలియజేశారు.

కిడ్నాప్ గ్యాంగ్‌కు దేహశుద్ధి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని గంగపట్నం గ్రామంలో శనివారం పిల్లలను అపరించేందుకు ప్రయత్నించిన ముగ్గురు గుర్తుతెలియని మహిళలను స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. సేకరించిన వివరాలు మేరకు.. గంగపట్నం గ్రామానికి చెందిన తుమ్మల అశోక్, శిరీష దంపతుల ఒకటిన్నర సంవత్సరం వయసు కలిగిన బాలుడుని శనివారం మధ్యాహ్నం 2 గంటలు సమయంలో వారి ఇంటి వద్ద అపహరించేందుకు ప్రయత్నించగా, బాలుడి తల్లి అప్రమత్తమై పిల్లవాడిని తీసుకొని ఇంట్లోకి వెళ్లి తలుపేసుకుంది. చుట్టుపక్కల వారికి విషయం తెలియడంతో అక్కడి నుంచి పారిపోయిన ఐదుగురి మహిళల్లో ముగ్గురిని స్థానికులు వెంబడించి పట్టుకొని దేహశుద్ధి చేశారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు.

డాక్టర్ రామస్వామికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి : పట్టణంలో పేరొందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ మంచికంటి రామస్వామికి శనివారం కావలి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నాయకులు శనివారం అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సంఘం కావలి అధ్యక్షులు మాచవరపు గౌరీశంకర్ మాట్లాడుతూ గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ చేతులమీదుగా బంగారు పతకం అందుకోవడం హర్షణీయమన్నారు. కావలిలోని గ్రామీణ వైద్యులు మాచవరం గౌరీశంకర్, గువ్వాడి మాధవ్, షేక్ రహీమ్ రామస్వామిని కలిసి దుశ్శాలువాతో సత్కరించి, బొకేతో అభినందనలు తెలిపారు.

నరసింహానికి టిడిపి నివాళులు

ప్రజాశక్తి-కావలి : టిడిపి సీనియర్ నాయకులు, కావలి పట్టణ మాజీ అధ్యక్షులు చెక్కా నరసింహం ఉత్తర క్రియల కార్యక్రమానికి శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్.అబ్దుల్‌అజీజ్, నియోజక వర్గ ఇన్‌ఛార్జి సుబ్బనాయుడు, పార్టీ శ్రేణులతో కలిసి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీరితోపాటు రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ అలేఖ్య, పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, నాయకులు, కార్యకర్తలున్నారు.

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి :సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో కొనసాగు తున్న ఉచిత కుట్టు శిక్షణ రెండో బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మూడో బ్యాచ్‌ను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ బెజవాడ విజయ పాల్గొని కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్‌తో పాటుగా చీరలను కానుకగా అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ఉపాధ్య క్షుడు గంధం ప్రసన్నాంజనేయులు, సంస్థ గౌరవ సభ్యులు ఎంవిఎన్ ప్రసాద్‌రావు, పి.జానకి రామ్, ఎం.అజిత్ బాబు, కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా, కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ వితరణ

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో వెంగళరావు నగర్లోని సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో శనివారం జమ్మలపాళెం సర్పంచ్ బుర్రి.శ్రీవేణి వారి తల్లి గుండాబత్తిన. వెంకమ్మ జ్ఞాపకార్థంగా నిరుపేద మహిళకు స్వయం జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషను వితరణ చేశారు. శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలకు అన్నదానం చేసి అనంతరం బాక్సులు గిఫ్టుగా అందజేశారు. ముఖ్య అతిథులుగా రెండో పట్టణ ఎస్ఐ జె.మాల్యాద్రి, డాక్టర్ బెజవాడ రవి కుమార్, జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఆర్‌విడిఎస్ వెంకటేశ్వర్లు, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డిజిటల్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు



గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలల్లో విద్యను మెరుగుపరచి నాణ్యమైన విద్యను అందించేందుకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సీడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చంద్రమౌళి శ్వరరెడ్డివారి భార్య సబితారెడ్డి దత్తత తీసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ ల్యాబ్‌ను శనివారం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎన్‌ఎంఎంఎస్ శిక్షణ, జనియో యాప్ నుండి సులువుగా పాఠ్యాంశాల వివరణ, రీడ్ టు మీ యాప్ ద్వారా ఇంగ్లీషును సులభంగా నేర్చుకోవచ్చన్నారు. ఆరోగ్యం, పరిశుభ్రతపట్ల అవగాహన కల్పించి కంటికి సంబంధించిన పరీక్షలను సీడ్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తుందన్నారు. ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ కిట్లను ఎంఎల్‌ఎ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించిన వారిని ఎంపిక చేసి వారికి 6 సంవత్సరాలలో రూ.2లక్షలు అందేలా సీడ్స్ సంస్థ విద్యార్థులకు పత్రాలు అందజేశారు. సీడ్స్ సంస్థ దత్తత తీసుకున్న పాఠశాలల నుండి ట్రిపుల్ ఐటీ సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. మర్రిపాడు జిల్లా పరిషత్ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులకు జనియో యాప్ వినియోగిని అందజేశారు. కార్యక్రమంలో సీడ్స్ కోఆర్డినేటర్ రసూల్, హెచ్‌ఎం శివజ్యోతి, ఎంఇఒ మాలకొండరావు, పలు గ్రామాల సర్పంచులు, వైసిపి కన్వీనర్ సుబ్బిరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో రన్నర్‌గా ఎంఎస్ఆర్

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి యూనివర్సిటీ అంతర్ కళాశాలల టెన్నిస్ సింగిల్స్ పోటీల్లో ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల బిఎస్‌సి ఫైనల్ ఇయర్, విద్యార్థిని ప్రవల్లిక రన్నర్స్‌గా నిలిచింది. స్థానిక జవహర్ భారతి కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఈ పోటీల్లో ప్రవల్లిక రన్నర్స్‌గా నిలి చింది. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, అధ్యాపకులు ప్రవల్లికను, వ్యాయామ అధ్యాపకుడు బ్రహ్మానంద రెడ్డిని అభినందించారు. మానసిక ఒత్తిడి లేకుండా విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని, క్రీడల్లో శిక్షణ ఇచ్చి యూనివర్సిటీ స్థాయిలో పలు పతకాలను సాధిస్తున్నామని కరస్పాండెంట్ రాజ్‌కుమార్‌చౌదరి తెలిపారు.

నాడు-నేడుతో పాఠశాల అభివృద్ధి

ప్రజాశక్తి-సీతారామపురం : వైసీపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని ఎన్నో మంచి పథకాలు తెచ్చారని నాడు-నేడు పనులుతో పాఠశాలల రూపు రేఖలు మారి పోయాయని ఎంపిపి చింతంరెడ్డి పద్మావతి, సర్పంచి పల్లె విజయమ్మనూతన్ పేర్కొన్నారు. మండలంలోని సంజీవరెడ్డి నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ చేశారు. ప్రాథమిక పాఠశాలలో మనబడి నాడు-నేడు రెండో విడత కార్యక్రమంలో భాగంగా తరగతి గదుల నిర్మాణానికి, మౌలిక వసతులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.25 లక్షల అంచనాతో మంజూరైన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేస్తున్నానన్నారు. అందులో భాగంగా విద్యాదేవన వసతిదీవెన, మనబడి నాడు-నేడు, జగనన్న గోరుముద్ద లాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు. హెచ్‌ఎం సంజీవరావు, తమ్మిశెట్టి వెంకటనారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాలినేని ప్రవీణ్ కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ తిరుపతయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో ఎంపిడిఒ తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి



మండలంలోని శకునాల పల్లి, కృష్ణంపల్లి సచివాలయా లను శనివారం మండల అభివృద్ధి అధికారి ఐజాక్‌ప్రవీణ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయంలో జరిగే కార్యక్రమాలను సిబ్బందిని అడిగి తెలుసుకొని వాటిపై తగిన సూచనలు చేశారు. జెఎస్ఎస్ కార్యక్రమాలు ప్రతిరోజూ జరపాలని, చెత్త సంపద కేంద్రాలను తనిఖీ చేసి గ్రామంలో తడి, పొడి చెత్తను సేకరించి ఎరువులను తయారు చేసి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా సిబ్బంది బయో మెట్రిక్ హాజరు 100 శాతం ఉపయోగించా లన్నారు. అలాగే సచివాల యాల్లో జరిగే మీసేవ సర్వీస్‌కు ప్రజలకు చెప్పి సర్వీస్‌లు 100 శాతం ఉపయోగించేలా సిబ్బంది సేవలు అందించాలన్నారు. అనంతరం శానిటైజేషన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఇఒపిఆర్‌డి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి అమర్‌నాధ్ రెడ్డి, మండల కొ-ఆర్డినేటర్ గాజుల ఇమ్రాన్ పాల్గొన్నారు.

చంద్రబాబుపై నల్లపరెడ్డి ఫైర్..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ రోడ్ షోలో చంద్రబాబు జగన్మోహన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలపై మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్‌లు నాటకాలరాయుళ్లు అని పేర్కొన్నారు.శనివారం మండలంలోని పాత మినగల్లు గ్రామంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా నూతనంగా నిర్మించిన విలేజ్ క్లినిక్ నీ ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఒ పెంచలయ్య, తహశీల్దార్ ప్రమీల, ఎంపిడిఒ నరసింహారావు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి, ఎంపిపి శ్రీనివాసులు, మాజీ పెన్నా డెల్టా చైర్మన్ ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా లక్ష్మిసుబ్రహ్మణ్యం నాయుడు, వవ్వేరు కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డి, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ప్రసన్నను విమర్శిస్తే ఊరుకోం..

ప్రజాశక్తి-కోవూరు

ఆరు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ అందరికీ ఆదర్శంగా ఉంటున్న నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని జనసేన నాయకులు విమర్శిస్తే సహించేది లేదని పాటూరు పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఘాటుగా విమర్శించారు. కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి మధుసూధన్ రెడ్డి, ఎంపీటీసీ విజయ సేన రెడ్డి, సుబ్బారాయుడు, నాయకులు అదిపరెడ్డి, సురేంద్ర, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-కోవూరు : వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. ఈసంఘటన మండలంలోని లేగుంట పాడు, జెండావీధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. లేగుంటపాడు జెండావీధికి చెందిన సయ్యద్ సంధానీ బాషాకు, అదే ప్రాంతానికి చెందిన షఫీ అనే ఇద్దరికీ పాత గొడవలు ఉన్నాయి. షఫీ మద్యం సేవించి వచ్చి సంధానీ బాషాతో గొడవకు దిగాడు. గొడవ కాస్తా ఘర్షణగా మారడంతో షఫీ ఇనుప రాడ్డుతో సంధానీ బాషా తలపై దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో సంధానీ బాషా(42) అక్కడికక్కడే మత్యువాత పడ్డాడు. షఫీ పరారయ్యాడు. విషయం తెలుసుకున్న కోవూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సంధానీ బాషా మతదేహాన్ని పోస్టుమార్టంకు నెల్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దర్యాప్తు చేస్తున్నారు.

నాడు-నేడు పనులు పూర్తి

ప్రజాశక్తి-కొడవలూరు : నార్తురాజుపాలెంలో 17, 18 తేదీల్లో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పలు ప్రారంభోత్సవాలు చేబడుతున్నట్లు డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు. ఈ నెల 16,17,18,22 తేదీల్లో మండలంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో చేపట్టాల్సిన పనులపై మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, నాయకులతో శనివారం సమావేశమయ్యారు. అధికారులు నాయకులున్నారు.

డిఇఒ బదిలీపై ఖండనలు

ప్రజాశక్తి-నెల్లూరు : అతి త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు అధికార పక్షం విజయానికి పన్నుతున్న కుట్రలకు కుతంత్రాలకు అడగడుగునా అడ్డుతగులు తున్నాడన్న ఒకేఒక్క కారణంతో అధికార పార్టీ నాయకులు పట్టుపట్టి మరీ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్‌ను బదిలీ చేయించారని ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సంఘాలు మండిపడు తున్నాయి. ఎంఎల్‌సి ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ఓటర్లపేర్ల నమోదులో ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తూ.చా. తప్పకుండా పాటిస్తూ రాజకీయ నేతల వత్తిడులకు తలొగ్గకుండా డిఇఒ విధులు నిర్వహిస్తున్నారు. ఇదే విధంగా జరిగితే అధికార పార్టీ బలపరిచిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సిలు విజయం సాధించడం కష్టమవుతుందని భావించిన ఎన్నికల సంఘం నియమనిబంధనలకు విరుద్ధంగా ఓటర్లు నమోదు చేయాలని డిఇఒపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ ఒత్తిడులకు అంగీకరించక పోవడంతో అధికార పార్టీ నాయకులు తమ అధినాయకుడి దృష్టికి తీసుకెళ్లి రాత్రికి రాత్రే బదిలీ చేయించి తమ ఆధిక్యతను చాటుకున్నారు. నగరంలో వరుస హత్యలు చోటు చేసుకోవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పౌరసరఫరాల సంస్థ కార్యాలయం కేంద్ర బింధువుగా జరిగిన కుంభకోణం వంద కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. జిల్లా అధికారులు మాత్రం అధికారికంగా రూ.40 కోట్లు మాత్రమే అని ప్రకటించారు. ఈ కుంభకోణంలో అసలు పాత్ర, సూత్రదారులు ఏవరో ఇప్పటికీ జిల్లా యంత్రాంగం ప్రకటించకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. కేవలం ఒక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిని మాత్రమే సూత్రధారిగా చూపిస్తున్నారు. వంద కోట్ల కుంభకోణం అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఒక్కడే చేయడం అంటే సాధ్యమైయ్యే పనేనా.. పైస్థాయిలో ఉన్న అధికారుల అండదండలు లేకపోతే ఇంతటి స్థాయిలో అవినీతికి పాల్పడటం అంతసులువు కాదు. ఈ కుంభకోణంలో అసలు సూత్రదారులు, పాత్రదారులను గుర్తించా లంటే ప్రభుత్వం వెంటనే సిబిసిఐడికి బదిలీ చేసి క్షేత్ర స్థాయి నుంచి విచారణ చేస్తే అసలు సూత్రదారులు, పాత్ర దారుల పేర్లు బహిర్గతం అవుతాయని పలువురు అనుకుంటు న్నారు. జిల్లాలో మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిశాయి. దాంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు వాహనదారులు మాత్రం రోడ్డుపై ఉన్న గుంతలతో సతమతమవు తున్నట్లు ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు.

వీక్షణం